క్లుప్తంగా

నేడు తలారి ప్రచారం

తాళ్లపూడి: మండలంలోని పెద్దేవం, తాళ్లపూడి, ప్రక్కిలంక గ్రామాల్లో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు శుక్రవారం ఎన్నికల ప్రచారం, బైక్‌ర్యాలీ నిర్వహించనున్నట్టు మండల కన్వీనర్ కాకర్ల వెంకటేశ్వరరావు తెలిపారు. ఉదయం 8 గంటలకు పెద్దేవంలో, సాయంత్రం 4 గంటలకు తాళ్లపూడి, అనంతరం ప్రక్కిలంకలో ప్రచారం ఉంటుందని, నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలన్నారు.

అన్ని వర్గాలకూ మేలు



పెద్దేవంలో ప్రచారం చేస్తున్న శ్రీలేఖ

తాళ్లపూడి: నవరత్నాలు ప్లస్ ద్వారా అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాల అందుతాయని జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ పోశిన శ్రీలేఖ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. అందులో భాగంగా పెద్దేవంలో కాపు జేఏసీ నాయకుడు తోట రామకృష్ణ, సర్పంచ్ తిగిరిపల్లి వెంకట్రావులతో కలిసి ప్రజలకు మెనిఫెస్టో వివరించారు.పోచవరం పరిధిలోని రాగోల పల్లిలో మండల కన్వీనర్‌కాకర్ల వెంకటేశ్వరరావు, నాయకులతో కలిసి ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా తలారి వెంకట్రావు, పార్లమెంట్ అభ్యర్థిగా డాక్టర్ గూడూరి శ్రీనివాస్ గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మైలవరపు రాధాకృష్ణ, బట్టు సుబ్బారావు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి ఆలయంలో చోరీ

నల్లజర్ల: జాతీయ రహదారి పక్కన ఉన్న అచ్చన్నపాలెంలో గంగానమ్మ అమ్మవారి ఆలయంలో బుధవారం రాత్రి చోరీ జరిగింది. దుండగులు ఆలయంలోని బీరువా తాళాలు పగులగొట్టి అందులో ఉన్న రూ.10వేల నగదును దోచుకెళ్లినట్టు ఆలయ నిర్వాహకుడు బొగ్గారపు మహాలక్ష్మడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మహాలక్ష్మడు అమ్మవారి ఆలయం తెరిచేందుకు ఉదయం చూసేసరికి పరిసరాలలో ఖాళీ మద్యం సీసాలు, వాటర్ ప్యాకెట్లు, ఖాళీ గ్లాసులు దర్శనమిస్తున్నాయని, లోపలకు వెళ్లి చూస్తే బీరువా తాళం పగలగొట్టి ఉందని పోలీసులకు తెలిపారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

పెరవలి: వార్షిక మరమ్మతుల నిమిత్తం పెరవలి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని ఖండవల్లి ఫీడర్‌లో శుక్రవారం ఉదయం 7 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తునట్టు విద్యుత్ శాఖ డీఈ బి.వీరభద్రరావు తెలిపారు.

గోపాలపురం: వార్షిక మరమ్మతుల కారణంగా ఎల్ఎన్‌డీ పేట విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని గోపాలపురం మండలం దొండపూడి, రాజంపాలెం గ్రామాలకు శుక్రవారం ఉదయం 6గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని నిడదవోలు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి.వీరభద్రరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ, గృహ, వాణిజ్య సముదాయాలకు విద్యుత్ నిలిపివేస్తున్నట్టు తెలిపారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

నిడదవోలు : ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, మనల్ని పరిపాలించే నాయకులను ఎన్నుకోవడం మన సామాజిక బాధ్యత అని జిల్లా స్వీప్ నోడల్ అధికారులు కేఎస్ జ్యోతి, ఎస్.సుభాషిణి అన్నారు. ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తూ గురువారం నిడదవోలు టౌన్‌హాల్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకూ స్వీప్ అధికారులు దివ్యాంగులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నోడల్ అధికారులు మాట్లాడుతూ ప్రతి ఐదేళ్లకు ఒకసారి మనల్ని పరిపాలించే పాలకులను ఎన్నుకునే అవకాశం ఓటు హక్కు ద్వారా రాజ్యాంగం కల్పించిందన్నారు. అటువంటి ఓటు హక్కును పోలింగ్ కేంద్రాల వచ్చి వినియోగించడం మనందరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. జిల్లా వీహెచ్, పీహెచ్ దివ్యాంగ హక్కుల సమితి అధ్యక్షుల ఆధ్వర్యంలో దివ్యంగులు పాల్గొని స్ఫూర్తినిచ్చారు. పెద్ద ఎత్తున దివ్యాంగులు పాల్గొని ఓటు హక్కు ప్రాముఖ్యతను చాటేలా నినాదాలు చేశారు.

కూటమి మాటలు నమ్మి మోసపోవద్దు

- జగనన్నను మళ్లీ సీఎంను చేసే బాధ్యత మనందరిది
- ప్రచార ర్యాలీలో హోంమంత్రి తానేటి వనిత



గోపాలపురం మండలం వేళ్లచింతలగూడెంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి వనిత

గోపాలపురం: జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, కూటమి మాటలు నమ్మి మోసపోవద్దని రాష్ట్ర హోం, గోపాలపురం ఎమ్మెల్యే అభ్యర్థి తానేటి వనిత అన్నారు. మండలంలోని వేళ్లచింతలగూడెం, పెద్దాపురం, చిట్యాల, వెంకటాయపాలెం గ్రామాల్లో గురువారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అబద్ధాలు, అసత్యాలు చెబుతూ ఇప్పటి వరకూ రాష్ట్ర ప్రజలను మోసం చేసిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. మళ్లీ ఓట్ల కోసం అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారని టీడీపీ, జనసేన, బీజేపీ కుట్రలను నమ్మవద్దని ఓటర్లకు సూచించారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు కన్నా ఎక్కువ పథకాలు ప్రజలకు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. రెండు ఓట్లు ఫ్యాను గుర్తుపై వేసి ఇక్కచి నుంచి నన్ను రాజమహేంద్రవరం పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌లను గెలిపించి జగనన్నకు బహుమతిగా ఇవ్వాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అతిరాస కార్పొరేషన్ చైర్మన్ ఇళ్ల భాస్కరరావు, ఎంపీపీ వుండవల్లి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు కాకులపాటి లలిత, నాయకులు పిన్నమనేని వెంకటరత్నం(చినబాబు) దుగ్గిరాల రమేష్‌బాబు, వెలగా శ్రీరామమూర్తి, మండల పార్టీ కన్వీనర్ పోతిరెడ్డి నాగరాజు, మహిళా కన్వీనర్ యండపల్లి కవిత, ముచ్చికర్ల రవి, తానింకి సత్యనారాయణ, గొల్ల కుమార్, ససమండ్ర మోషే, గద్దే సత్యనారాయణ, పీతల ప్రసాద్‌బాబు నాయకులు పాల్గొన్నారు.

వనితమ్మకు మద్దతుగా ఇంటింటా ప్రచారం

నల్లజర్ల: వైఎస్సార్ సీపీ గోపాలపురం అసెంబ్లీ అభ్యర్థి హోంమంత్రి తానేటి వనిత, రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థి గూడూరి శ్రీనివాస్‌లను గెలిపించాలని కోరుతూ గురువారం రాత్రి ఆవపాడులో ఆ పార్టీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. తొలుత గ్రామదేవత ముత్యాలమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైస్ ఎంపీపీ అచ్యుత శివాజీ, గ్రామ కమిటీ అధ్యక్షుడు అచ్యుతవెంకటస్వామి, వైఎస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్ నాయకులు మద్దూరి నాగేశ్వరావు, యూత్ నాయకుడు ములగాల శ్రీను,మధ్యప్పాపు నాగులు, పాలచెర్ల త్రిమూర్తులు, మధ్యప్పాపు ధనరాజులతో పాటు 40మంది నాయకులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకునే నైజం జగనన్న సొంతం

- సాధ్యం కానీ హామీలతో ప్రజలను మభ్యపెడుతున్న చంద్రబాబు
- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు
- గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం



మద్దూరులంకలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు

కొవ్వూరు: మేనిఫెస్టోలో ప్రకటించిన ప్రతి ఒక్క హామీని తుచా తప్పకుండా అమలు చేసే నైజం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే తలారి వెంకట్రావు పేర్కొన్నారు. మండలం మద్దూరులంక, సీతంపేట, వాడపల్లి, వేములూరు గ్రామాల్లో ప్రచార రథంలో గురువారం ఆయన ప్రచారం నిర్వహించారు. ఇచ్చిన మాటకి కట్టుబడి గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేసిన ఘనత జగనన్నదే అన్నారు. చంద్రబాబు మాదిరిగా అమలు సాధ్యం కానీ బూటకపు హామీలు ఇచ్చి మోసం చేయడం జగన్‌మోహన్‌రెడ్డి చేతకాదన్నారు. ఓటర్లు మభ్యపెట్టి ఎన్నికల్లో గెలవాలని చంద్రబాబు నోటికి వచ్చిన హామీలిస్తున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవడం ద్వారా అన్నీ వర్గాలకు మేలు చేకూరుతుందన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా గూడూరి శ్రీనివాస్‌లకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. యువకులు ర్యాలీ నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యురాలు బొంత వెంకట లక్ష్మి, నాయకులు కంచుమర్తి వెంకట్రావు, దేవన సత్యనారాయణ, వాడ పల్లి ఉపసర్పంచ్ లంకదాసు సముద్రం, వేములూరు సర్పంచ్ ఆరేపల్లి శ్రీనివాస్, కొటికలపూడి అబ్రహం లింకన్, వస్కా రమేష్, బొలిశెట్టి దుర్గా రావు, మండల పార్టీ అధ్యక్షుడు సుంకర సత్యనారాయణ, ఉప్పులూరి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరికలు



పెద్దాపురంలో టీడీపీ నేతకు పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి వనిత

గోపాలపురం: వైఎస్సార్ సీపీకి ఆకర్షితులై టీడీపీ, కాంగ్రెస్ ఇతర పార్టీలనుండి నాయకులు కార్యకర్తలు వలసలు వస్తున్నారని రాష్ట్రహోం గోపాలపురం నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి తానేటి వనిత అన్నారు. మండలంలో వేళ్లచింతలగూడెం, పెద్దాపురంలో గురువారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకుడు యాగంటి జోగేశ్వరరావు, గోపవరం సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మారుబోయిన వెంకటరెడ్డితోపాటు 30 కార్యకర్తలకు మంత్రి వనిత పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్ర అతిరాస కార్పొరేషన్ చైర్మన్ ఇళ్ల భాస్కరరావు, పిన్నమనేని చినబాబుల ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేరారు. మండలపార్టీ కన్వీనర్ పోతిరెడ్డి నాగరాజు, మహిళా కన్వీనర్ యండపల్లి కవిత, ఎంపీపీ వుండవల్లి సత్యనారాయణ, జడ్పీటీసీ సభ్యురాలు కాకులపాటి లలిత, జిల్లా అధికార ప్రతినిధి ఎస్‌కే వల్లీ, నాయకులు వెలగా శ్రీరామమూర్తి, గొల్ల కుమార్, దుగ్గిరాల రమేష్‌బాబు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థి వనితకు మద్దతుగా...



దేవరపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ దుర్గారావు, పార్టీ శ్రేణులు

దేవరపల్లి: వైఎస్సార్ సీపీ గోపాలపురం నియోజకవర్గం అభ్యర్థి, రాష్ట్ర హోం మంత్రి తానేటి వనితకు మద్దతుగా దేవరపల్లి మండలంలో పార్టీ శ్రేణులు ముమ్మరంగా ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తానేటి వనిత, ఎంపీగా డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌ను గెలిపించాలని ఇంటింటికీ వెళ్లి ఓటర్లను పార్టీ శ్రేణులు అభ్యర్థించారు. దేవరపల్లిలో ఎంపీపీ కేవీకే దుర్గారావు ఆధ్వర్యంలోనూ, పల్లంట్లలో ఏఎంసీ చైర్మన్ గన్నమని జనార్దనరావు, పార్టీ మండల కన్వీనర్ కూచిపూడి సతీష్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఎమ్మెల్యే అభ్యర్థి తలారికి మద్దతుగా..

చాగల్లు: వైఎస్సార్ సీపీ అభ్యర్థులకు మద్దతుగా ఆయా గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నాయకులు, కార్యకర్తలు కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు, ఎంపీ అభ్యర్థి గూడూరి శ్రీనివాస్‌ను గెలిపించాలని వైఎస్సార్ సీపీ నాయకులు అభ్యర్థిస్తున్నారు. చాగల్లు, బ్రాహ్మణగూడెం, ఊనగట్ల, మల్లవరం, దారవరం, నందిగంపాడు, చిక్కాల తదితర గ్రామాల్లో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు.

ప్రశాంతంగా హోం ఓటింగ్



మోర్తలో హోం ఓటింగ్‌ను పరిశీలిస్తున్న కమల్ కాంత్ సరోఫ్

ఉండ్రాజవరం : నిడదవోలు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో హోం ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగిందని నియోజకవర్గ ఎన్నికల సాధారణ పరిశీలకులు కమల్ కాంత్ సరోఫ్ తెలిపారు. మోర్త గ్రామంలో హోం ఓటింగ్‌ను, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని గురువారం ఆయన తనిఖీ చేశారు. సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ వి.నాగభూషణం, పీడీడీఆర్డీఏ ఎన్వీవీఎస్ మూర్తి పాల్గొన్నారు.

129 మంది వినియోగం

కొవ్వూరు: సార్వత్రిక ఎన్నికల్లో గురువారం హోమ్ ఓటింగ్ ద్వారా నియోజక వర్గం లో 129 ఓటు హక్కు వినియోగించుకున్నట్లు రిటర్నింగ్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ తెలిపారు. నియోజకవర్గంలో 131 మంది హోమ్ ఓటింగ్ కోసం దరఖాస్తు చేసుకున్నారన్నారు. వీరిలో కొవ్వూరు మండలంలో 65కి గాను 64 మంది వినియోగించుకున్నట్టు ఆయన తెలిపారు. మిగిలిన వారికి ఈనెల 8న మరో అవకాశం ఇస్తామన్నారు.

తాళ్లపూడి: మండలంలో హోం ఓటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఇంటి నుంచి బయటకు వెళ్లలేని వృద్ధులు, దివ్యాంగులకు ఈ సారి సార్వత్రిక ఎన్నికల్లో ఇంటి వద్ద నుంచే ఓటు వేసే అవకాశం కల్పించినట్టు తహసీల్దార్ శ్రీనివాస్ తెలిపారు. మండలంలో 31 ఓట్లకు గాను 30 ఓట్లు పోలైనట్టు ఆయన తెలిపారు. ఆయనతో పాటు ఏఎస్‌వో జె.వేంకటేశ్వరరావు పర్యటించారు.

చాగల్లు: మండలంలో 37 మంది హోమ్ ఓటర్లు ఉండగా 36 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆయా గ్రామాల్లో ఓటర్ల ఇంటింటికి వెళ్లి హోమ్ ఓటింగ్ నిర్వహించారు. 36 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పీవోలు కె.ఆనంద్, నిరంజన్, సెక్టార్ ఆఫీసర్లు, బూత్ లెవెల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

కూటమికి ఓటేస్తే సంక్షేమం లేనట్టే..



పిట్టల వేమవరంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాస్‌నాయుడు

- చెప్పింది చేసే జగన్ కావాలా..లేక అబద్ధపు మాటలు చెప్పే చంద్రబాబు కావాలా
- ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాస్‌నాయుడు

పెరవలి: టీడీపీ కూటమి చెప్పే అబద్ధపు వాగ్దానాలు కావాలా లేక చెప్పిందే చేసి చేసే నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి కావాలో మీరే ఆలోచించి ఓటు వేయాలని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జి.శ్రీనివాస్ నాయుడు తెలిపారు. పెరవలి మండలం పిట్టల వేమవరం, క డింపాడు గ్రామాల్లో గురువారం జోరుగా ఎన్నికల ప్రచారం చేశారు. ప్రచారంలో అడుగడుగా హారతులు ఇచ్చి ఆయనకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు మాటలు నమ్మితే నట్టేట ముంచేస్తాడని ప్రతి పేదవాడికి సంక్షేమం అందాలంటే జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విదంగా కులాలకు, మతాలకు, పార్టీలకు అతీతంగా అన్ని వర్గాలకు మేలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ అన్నారు, గత ఐదేళ్ళలో మీ ఇంటికి ఎంత సంక్షేమం అందిందో మీకే తెలుసన్నారు. టీడీపీ కూటమి అధికారం చేపడితే దోచుకో-దాచుకో అనే నినాదంతో పనిచేస్తారని వారు చెప్పే కళ్లబొల్లి మాటలు నమ్మవద్దని వారు ఏమీ చేయలేరన్నారు. మీ ప్రాంతం, మీ ఊరు, మీ ఇంటి అభివృద్ధిని చూసి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్, పిట్టల వేమవరం గ్రామ సర్పంచ్ మండా హైమావతి,కడింపాడు సర్పంచ్ దేవరపు శ్రీహరి, సొసైటీ అధ్యక్షులు మండ తాతారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు మండ చిన్న, తోట దుర్గాప్రసాద్, ఎంపీటీసీ సభ్యురాలు రుద్రరాజు వజ్రపావని వివిద గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విజయంలో భాగస్వాములు కావాలి



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాస్‌నాయుడు

నిడదవోలు: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జి. శ్రీనివాస్‌నాయుడు పిలుపునిచ్చారు. పట్టణంలో రోటరీ ఆడిటోరియంలో గురువారం పట్టణ మోటార్‌సైకిళ్ల యూనియన్ సభ్యుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా యూనియన్ సభ్యులు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి జి.శ్రీనివాస్‌నాయుడుని విజయానికి మేమంతా సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్టు ప్రకటించారు. శ్రీనివాస్‌నాయుడు మాట్లాడుతూ ఐదేళ్లలో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధిని, ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమాన్ని వివరించారు. ఆటో కార్మికులు, మెకానిక్స్ సంక్షేమానికి కృషి చేస్తామని ఆయన హామి ఇచ్చారు. ఈకార్యక్రంలో మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, యూనియన్ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో పేదలకు న్యాయం

21వ వార్డులో ఇంటింటా ఎన్నికల ప్రచారం



పట్టణంలోని 21 వార్డులో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే జి. శ్రీనివాస్‌నాయుడి కుమారుడు వరుణ్‌సాయి

నిడదవోలు : సంక్షేమ పథకాల ద్వారా పేదలందరికీ న్యాయం చేయడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ధ్యేయమని ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడి కుమారుడు వరుణ్‌సాయి అన్నారు. పట్టణంలోని 21వవార్డులో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలకు అప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. పట్టణంలో చేపట్టిన అభివృద్ధితో పాటు ఐదేళ్లలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. వరుణ్‌సాయి మాట్లాడుతూ ఎమ్మెల్యేగా తన తండ్రి శ్రీనివాసనాయుడు నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిషలు కృషి చేశారన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కరించడంతో పాటు అభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చారన్నారు. ఫ్యాన్ గర్తుకు ఓటు వేసి రెండోసారి కూడా గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు ముంగండి కృపానందం, గంటా సురేష్, కొత్తపల్లి నాగేశ్వరరావు, గోపిరెడ్డి శ్రీనివాస్, గృహసారధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీతోనే అభివృద్ధి



ఉండ్రాజవరం ఎన్నికల ప్రచారంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బూరుగుపల్లి సుబ్బారావు

ఉండ్రాజవరం: ఐదేళ్లల్లో ఉండ్రాజవరంలో అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందడంతో పాటు గ్రామంలో పలు అభివృద్ధి పనులు జరిగాయని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బూరుగుపల్లి సుబ్బారావు అన్నారు. ఉండ్రాజవరం ఆర్కే కాలనీలో గురువారం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జి.శ్రీనివాస్‌నాయుడు, ఎంపీ అభ్యర్థి గూడూరి శ్రీనివాస్ తరుపున ఆయన ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు. వైఎస్ ఎంపీపీ నరహరిశెట్టి సరోజ, సర్పంచ్ మెండే వెంకట్రావు, ఎంపీటీసీ సభ్యుడు గాడి కృష్ణఫర్, గుమ్మడి భాగ్యశ్రీ, ఊబ మంగ, వి.కల్యాణదేవి, నూకపోయ్యి చంద్రకుమారి, చిన్నం సుమన్, నూకపోయ్యి రాకేష్ టోని, సుందరరావు పాల్గొన్నారు.

మద్యం విక్రయిస్తున్న మహిళ అరెస్టు

నిడదవోలు : స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో జిల్లా అధికారి పిట్టా సోమశేఖర్ ఆదేశాల మేరకు ఎస్ఈబీ నిడదవోలు సీఐ కె.వీరబ్రహ్మం తన సిబ్బందితో గురువారం దాడులు నిర్వహించారు. నిడదవోలు పట్టణంలోని వడ్డిల వీధిలోని మహిళ కృష్ణవేణి మద్యం విక్రయిస్తుండగా అరెస్టు చేసి, ఆమె నుంచి 8 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు.

దేవరపల్లి: దేవరపల్లిలో దాడులు నిర్వహించి మహిళ నుంచి 20 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఈబీ సీఐ కె.వి.స్వామి తెలిపారు.

ఎన్నికల మార్గదర్శకాలు పాటించండి

- పటిష్టమైన బందోబస్తు నిర్వహించాలి
- సిబ్బందికి అడిషనల్ ఎస్పీ అనిల్ సూచన

కొవ్వూరు: సార్వత్రిక ఎన్నికల్లో పటిష్టమైన బందోబస్తు నిర్వహించడంతో పాటు ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని అడిషనల్ ఎస్పీ అనిల్ పేర్కొన్నారు. పట్టణంలో ఆర్యవైశ్య కల్యాణ మండపంలో గురువారం సాయంత్రం పోలీసు సిబ్బందికి ఎన్నికల నిర్వహణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎన్నికల్లో అసాంఘిక శక్తులపై ప్రత్యేక దృష్టి సారించి శాంతి భద్రతలకు ఏవిధమైన ఆటంకాల్లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల దూరంలో వాహనాలను నిలిపివేయాలన్నారు. వందమీటర్లు దూరంలో భారికేట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. 144 సెక్షన్ అమలులో ఉంటుందని, అందరూ ఓటుహక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సబ్ డివిజన్ పరిధిలో 321 ప్రాంతాల్లో ఉన్న 139 పోలింగ్ కేంద్రాలు సమస్యత్మాకమైనవిగా గుర్తించామన్నారు. కొవ్వూరు నియోజకరవర్గంలో 21 ప్రాంతాల్లో 41 పోలింగ్ కేంద్రాలు, నిడదవోలు పరిధిలో 19 ప్రదేశాల్లో 48 పీఎస్‌లు, గోపాలపురం నియోజకవర్గంలో డివిజన్ పరిధిలోని మూడు మండలాల్లో 18 ప్రాంతాల్లో 50 పీఎస్‌లు క్రిటికల్ అని గుర్తించామన్నారు. ఇప్పటి వరకు డివిజన్‌లో ఆరు ఎన్నికల కోడ్ ఉల్లంఘన కేసులు నమోదు చేసినట్టు డీఎస్పీ కేఎస్ రామారావు ప్రకటించారు. 340 మంది రౌడీషీటర్స్, ట్రబుల్ మంగర్స్‌ను గుర్తించి బైండోవర్ చేసినట్లు తెలిపారు. కొవ్వూరు రోడ్డు కం రైలు వంతెన వద్ద ఒకటి, నల్లజర్ల మండలం వీరవల్లి టోల్ ప్లాజావద్ద, గోపాలపురం మండలం జగన్నాథపురం గ్రామంలో ఒకటి, నిడదవోలు నియోజకవర్గంలో పాలంగి, పెరవలి వద్ద మరో రెండు చెక్ పోస్టుల వద్ద వాహనాల తనిఖీల్లో గోపాలపురం పీఎస్ పరిధిలో రూ.2,46,50,000, గతంలో రూ.2.69 లక్షలు, నిడదవోలు పరిధిలో రూ.4.40 లక్షలు, గతంలో రూ.5.20 లక్షలు చొప్పున అనధికారికంగా తరలిస్తున్న నగదుని స్వాధీనం చేసుకున్నామన్నారు. ఎస్‌బీ డీఎస్పీ ప్రభాకరరావు, దిశ డీఎస్పీ ఆదినారాయణ, పట్టణ సీఐ వి.జగదీశ్వరావు, డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.